నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

గురువారం 26 అక్టోబర్ 2023 | THURSDAY, OCTOBER 26, 2023 | JANAGAON | పేజీలు : 12 PAGES



ములుగు జిల్లా కేంద్రంలో ప్రచారంలో భాగంగా భారీ ర్యాలీగా వస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు (ఫైల్)



స్టేషన్‌ఘన్‌పూర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

## 28న స్టేషన్‌ఘన్‌పూర్‌కు మంత్రి హరీశ్‌రావు

- బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశానికి హాజరు కానున్న నేతలు
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి వెల్లడి

IV

# కారు జోరు..

## ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ దూకుడు

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కారు జోరుమీదున్నది. ప్రత్యర్థి పార్టీలు ఓ వైపు అభ్యర్థులు దొరకక, సీట్ల సర్దుబాటు చేయలేక ఆగమవుతుండగా బీఆర్ఎస్ మాత్రం ఉత్సాహంగా దూసుకెళ్తోంది. ఇప్పటికే అధినేత కేసీఆర్ సహా మంత్రులు కేటీఆర్, హరీశ్ వంటి ముఖ్యనేతలు ఉమ్మడి జిల్లాలోని నియోజకవర్గాలను చుట్టేయడంతో ఊపుమీదున్న గులాబీ అభ్యర్థులు ప్రజా ఆశీర్వాదం కోసం ప్రతి ఇంటి తలుపు తడుతున్నారు. తాము చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించడంతో పాటు మ్యానిఫెస్టోతో ప్రజల వద్దకు వెళ్తూ ఓట్లు అభ్యర్థిస్తూ జనంతో మమేకమవుతున్నారు. ఇలా ఎక్కడికక్కడ ప్రచార ర్యాలీలు, ఆత్మీయ సమ్మేళనాలు, ఏకగ్రీవ తీర్మానాలు, చేరికలతో పాటు మ్యానిఫెస్టోకు సబ్బండ వర్గాల ఆదరణ లభిస్తుండడంతో ఊరూరా 'గులాబీ జోష్' కనిపిస్తున్నది. అలాగే శుక్రవారం వర్ధన్నపేట, మహబూబాబాద్ సెగ్మెంట్లలో ప్రజా ఆశీర్వాద సభలకు తర్వాత మిగతా చోట్లకూ బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ రానుండడంతో శ్రేణుల్లో మరింత ఊపు రానున్నది.

*- వరంగల్, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

- మధ్య పేజీలో




- ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులు
- ప్రచారంలో దూసుకెళ్తున్న గులాబీ శ్రేణులు
- 'మ్యానిఫెస్టో'ను స్వాగతిస్తూ మద్దతు తెలుపుతున్న సబ్బండ వర్గాలు
- రేపు వర్ధన్నపేట, మానుకోటలో ప్రజా ఆశీర్వాద సభలు
- హాజరుకానున్న అధినేత కేసీఆర్

- నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా
- సంక్షేమ పథకాలతోనే విజయం
- పాలకుర్తిలో ప్రతిపక్షాలకు డిపాజిట్ దక్కదు
- కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయం
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

8లో

# సమన్వయంతో పనిచేద్దాం

**పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలి**



పాలకుర్తిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నాయకులు, కార్యకర్తల మధ్య ఎలాంటి విభేదాలు ఉండొద్దని, చిన్నచిన్న మనస్పర్థలున్నా వాటిని వీడి పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కార్యకర్తలకు సూచించారు. బుధవారం పాలకుర్తిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని అన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే విజయపథం వైపు నడిపిస్తాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. పాలకుర్తిలో ప్రతిపక్షాలకు డిపాజిట్ దక్కదన్నారు.

*- పాలకుర్తి రూరల్, అక్టోబర్ 25*

# జనగామ బీజేపీలో ముసలం..

- పార్టీ అభ్యర్థిత్వం దక్కని బీరప్పవర్గీయుల అసమ్మతి సమావేశం
- అభ్యర్థిని మార్చాలని రాష్ట్ర పార్టీ ముఖ్యనేతలను కలిసి వినతి
- న్యాయం చేయకుంటే నల్లజెండాలతో నిరసనకు దిగుతామని హెచ్చరిక



3